ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-దేవీపట్నం : రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పన శ్రీ దేవీపట్నం మండలం ఇందుకూరుపేట వెలుగు ఆఫీస్ నందు బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె ముఖా ముఖీనా మాట్లాడారు. దళారులు కు ధాన్యం అమ్మి నష్ట పోకుండా ప్రభుత్వం సేకరించే కొనుగోలు కేంద్రం లో రైతులు పంటను విక్రయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులు తడి దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను రైతులు కోరారు. రైతులకు గిట్టుబాటు ధర ఎక్కడ వస్తే అక్కడ పంటను అమ్ముకోవచ్చు అన్నారు ధాన్యం కొనుగోలు కాటా ను ఆమె ప్రారంభించారు.అనంతరం వరి కోత యంత్రం ను పరిశీలించారు. ఆమె వెంట మండల తహసీల్దార్ సత్యనారాయణ వ్యవసాయ అధికారి తదితరులు ఉన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

- గెమ్మిలి గ్రామం తాగునీటి సమస్య పరిష్కరిస్తాం
- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్

విశాలాంధ్ర-జి మాడుగుల : ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యాలు మరింత మెరుగుపడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ స్పష్టం చేశారు. మండలంలోని గెమ్మిలి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా 9,10 తరగతుల విద్యార్థులకు గణితం, ఆంగ్లం, సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థుల ఆంగ్లం, గణితం శాస్త్రాలలో సామర్థ్యాలు మెరుగుపడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల మెనూపై అరా తీశారు. ప్రతిరోజు నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో జరుగుతున్న ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్థుల బేస్ లైన్ పరీక్షలపై ఆరా తీస్తారు. విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించి ఏబిసిడి గ్రూపులుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చెప్పారు. సిడి గ్రూపులో విద్యార్థుల సమర్థాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థుల ఆధార్ జనరేషన్ పై అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గెమ్మిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రి ఓపిని అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ, ఫార్మసీలను పరిశీలించారు. గెమ్మిలి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత కొత్తపల్లి జలపాతాన్ని సందర్శించారు.

రాష్ట్రస్థాయి థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ ప్రారంభం

- అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని మంచి పేరు తీసుకురావాలి
- ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 68వ అంతర జిల్లాల రాష్ట్రస్థాయి థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ అండర్ 14-17-19 బాల బాలికల క్రీడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడను ప్రారంభించారు. శాసనసభ్యులు క్రీడను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ క్రీడా అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరగడం చాలా గౌరవంగా భావిస్తున్నానన్నారు. క్రీడల్లో పాల్గొన్నా క్రీడాకారులకు పరిచయం చేసుకొని ఈ క్రీడను బాగా రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని మంచి పేరు తీసుకురావాలని కోరుతూ క్రీడాకారులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. అనంతరం శాసనసభ్యులు, జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా రాష్ట్ర థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇంటర్నేషనల్ రెఫరిసూరిబాబు, రాష్ట్ర తంగ్ టా మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ హరిబాబు,లైజింగ్ ఆఫీసర్ ప్రసాద్, స్టూడెంట్ ఇంటర్నేషనల్ కోపోకన్ కరాటే ఇన్స్ట్రక్టర్ బాకూరు పాండురాజు, సుటోఖాన్ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ కోచ్ సాగేని రాజేశ్వరరావు, సుమన్ సుటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఇన్ స్ట్రక్చర్ నందాక దొర రామారావులకు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-అరకులోయ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం 57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ తొలి గ్రంథాలయ పితామహుడు అయ్యాంకి వెంకటరమణయ్య, ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, గ్రంథాలయోద్యమం ప్రముఖుడు గాడిచర్ల హరిసర్వోత్తమ రావులకు పూలమాలతో సత్కరిస్తూ పుస్తకాలు చదవడం మరింత జ్ఞానమును సంపాదించవచ్చున్నని, విద్యార్థికి చదువనేది ఒక తరగని వనరు అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం సంపాదించా లంటే ఎంతదూరంలో ఉన్న ప్రయత్నం, కృషి అనేది విద్యార్థికి ఖచ్చితంగా ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో పొలిటికల్ సైన్స్ సీనియర్ అధ్యాపకులు కె.ధర్మారావు మాట్లాడుతూ జ్ఞానాన్ని ఆర్జించుటకు గ్రంథాలయాలు అనేవి దేవాలయాలు అని విద్యార్థునులకు తెలియజేశారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినులకు క్విజ్, వ్యాసరచన,పుస్తక సేకరణ పోటీలు నిర్వహించడం జరిగింది. వీటిలో గెలుపొందిన విద్యార్థినులకు మహిళా, బాలుర కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.భరత్‌కుమార్, పి.చలపతిరావు అలాగే కామర్స్ అధ్యాపకులు శశి కుమార్,బాలరాజు చేతులు మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థినులు వారి నృత్య ప్రదర్శనతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి బలరాం, డాక్టర్ సిహెచ్ మురళీ కృష్ణ, డాక్టర్ సుభన్, పివివి ప్రసాద్, పి దివ్యమౌనిక, డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ స్వర్ణలత, అఖిల్, శోభన్, లాలికుమారి, రోజరాణి, ప్రణీత, అన్నపూర్ణ, సంధ్య, సరస్వతి, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ : స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కేజీబీవీ, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడంతో గ్రంథాలయంలో పండగ వాతావరణం నెలకొంది. వారం రోజులపాటు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఎస్ సునీత, సిబ్బంది కె సుబ్బారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సీపీఐ వితరణ

విశాలాంధ్ర-ఎటపాక : ఇటీవల మండలంలోని కృష్ణవరం పంచాయతీలోనీ గొందిరాజుపేటలో అగ్ని ప్రమాదం గురై సర్వం కోల్పోయిన కుటుంబానికి సిపిఐ నిత్యావసర సరుకులువితరణ అందించారు. ఈ సంధర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ ఎటపాక మండలంలో గతంలో కూడ అగ్ని ప్రమాదాల బాధితులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందలేదని, పక్కా గృహాలు మంజూరు చెయలేదని అన్నారు. మా ఎటపాక మండలం పోలవరం పరిహారం విషయం లో గాని, ఇలాంటి అగ్ని ప్రమాదం జరినగిపుడు ఆర్థిక సహాయం చెల్లించే విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదన్నారు. అగ్ని ప్రమాదంలో 2లక్షలు వరకు నష్టపోయిన కారం రవి కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, పక్కా ఇల్లు మంజురు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ కంటే రాజు, వార్డుమెంబెర్ బొర్రా రాజేశ్వరి, వల్లభనేని సత్యనారాయణ, గడ్డం వెంకటేష్ కారం పెంటయ్య, ముసునూరి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

2 వేల టన్నుల కాఫీ పల్పింగ్ లక్ష్యం : ఐటిడిఏ పీవో అభిషేక్

విశాలాంధ్ర-చింతపల్లి : 2 వేల మెట్రిక్ టన్నుల కాఫీ పల్పింగ్ లక్ష్యంగా నిర్దేశించామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చింతపల్లి ఎకో కాఫీ పల్పింగ్ ప్రక్రియను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన రైతులు నాణ్యమైన పార్చి మెంట్ కాఫీని ఉత్పత్తి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది కాఫీ పళ్ళు కిలోకు రూ.44లు రైతులకు చెల్లించడానికి నిర్దేశించామని చెప్పారు. గత ఏడాది రైతులకు రూ.44లు ముందుగా చెల్లించి అనంతరం మూడు రూపాయలు బోనస్ చెల్లించినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఈఏడాది బోనస్ చెల్లించడానికి కృషి చేస్తున్నామన్నారు. పార్చ్ మెంట్ కాఫీకి రూ.285లు చెల్లించడానికి గిరిజన సహకార సంస్థ ముందుకు వచ్చిందన్నారు. 350 మెట్రిక్ టన్నుల పార్చమెంట్ ఉత్పత్తి చేయగలిగితే అనుకున్న లక్ష్యాలను సాధిస్తామన్నారు. కాఫీ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని చెప్పారు. జి.మాడుగుల, జి.కె.వీధి కాఫీ పల్పింగ్ యూనిట్ల నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు అవసరమవుతుందని, నిధులు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. 350 టన్నులు పార్చ్మెంట్ ఉత్పత్తి చేయగలిగితే నిధులు రాబట్టి రెండు మండలాలలో పల్పింగ్ యూనిట్లు నిర్మాణాలు పూర్తి చేసే బాధ్యత తనదన్నారు. ఏజెన్సీలో నాణ్యమైన ఆర్గానిక్ కాఫీని రైతులు సాగు చేస్తున్నారని, ఆర్గానిక్ కాఫీని మార్కెటింగ్ చేయడానికి టాటా కాఫీ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. గతవారం టాటా అధికారులు ఏజెన్సీలో పర్యటించి గిరిజన కాఫీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. 2500 మంది గిరిజన రైతులకు జిసిసి ద్వారా ఎన్‌టిఓపి సర్టిఫికెట్ సాధించడం జరిగిందన్నారు. బీహార్ రాష్ట్రం జమూయి జిల్లాలో జరిగిన జన జాతీయ గౌరవ దివస్‌లో భారత ప్రధానమంత్రికి కాఫీని బహుకరించడం జరిగిందన్నారు. అరకు కాఫీ ఘుమ ఘుమలు చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈకార్యక్రమంలో కాఫీ సహాయ సంచాలకులు ఎన్ .అశోక్, మ్యాక్స్ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, ఉద్యాన శాఖ ఉద్యోగులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

గిరిజన కోఆపరేటరవ్ కార్పొరేషన్ గిడ్డంగులను జిసిసి చైర్మన్ పరిశీలన

విశాలాంధ్ర-అనంతగిరి : విజయనగరం జిల్లా శృంగవరపుకోట జిసిసి గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ గిడ్డంగులు పరిశీలించడానికి ఎస్.కోట విచ్చేసిన జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ కోట కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట మండల కేంద్రంలో ఉన్న గిరిజన కో-పరేటివ్ కార్పొరేషన్ గిడ్డంగలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తమకు జిసిసి చైర్మన్‌గా అవకాశం కల్పించారని ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ జీసీసీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. జిసిసి పరిధిలో ఉన్న గిడ్డంగులును మొత్తంగా శిధిలావస్థలో ఉన్న వాటిని పర్యవేక్షించారు. అవసరమైన చోట గిడ్డంగులు మరమ్మతులు, నూతన గిడ్డంగులు ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యస్.కోట కార్పొరేషన్ భవనాలు చాలా కాలం నుండి నిరుపయోగంగా ఉండటంతో శిథిలావస్థ కు చేరుకొన్నాయి. గిడ్డంగులు మరమ్మతులు చేయించి కాళీ ప్రదేశంలో కోల్డ్ స్టోరేజ్‌లో ఏర్పాటు చేసి మన్యం ప్రాంత వాసులకు, ఎస్ కోట వాసులకు ఉపయోగకరంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న వాటిని ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జిఎస్ నాయుడు, జిసిసి డైరెక్టర్ లక్ష్మి, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్క కిరణ్‌కుమారు, జిసిసి మేనేజర్ మురళి, సూపర్డెంట్ హేమ, సేల్స్‌మాన్ అప్పలదొర, ముత్యాలు, అప్పలస్వామి, శంకర్, అప్పన్నదొర, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : చేతుల పరిశుభ్రతపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, చేతులు పరిశుభ్రత, స్వచ్ఛ సుందర పార్వతీపురం తదితర అంశాలపై బుధవారం జిల్లా, మండల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల నుండే చేతి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి స్థాయిలో దృష్టి సారించి అలవాటుకు గట్టి పునాది వేయాలని స్పష్టం చేశారు. అంగన్వాడి, పాఠశాలల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహిళా శిశు సంక్షేమ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో నిరంతర నీటి సరఫరా ఉండాలని చెప్పారు. చేతుల పరిశుభ్రతపై దృష్టి సారించడం వలన 70 శాతం మేర వ్యాధులు సోకకుండా ఉండే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్లు కలిగి ఉండాలని, వాటిని విధిగా ఉపయోగించాలన్నారు. మరుగుదొడ్లు మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని, సెప్టిక్ ట్యాంక్ లీకేజీలను విధిగా నివారించాలని ఆదేశించారు. దోమలు వృద్ధి చెందుటకు సెప్టిక్ ట్యాంక్ లీకేజి ఒక కారణమని కొన్ని సర్వేలు సూచిస్తున్నాయని చెప్పారు. బహిరంగ మలవిసర్జన ఎక్కడా జరగరాదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛత కనిపించాలి, ఆరోగ్య బాట పెట్టాలని ఆయన ఆదేశించారు.

మహిళా ఆత్మగౌరవ సంఘాలు : మరుగుదొడ్లు వినియోగం ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. బహిరంగ మలవిసర్జన అనారోగ్యానికి దారితీస్తుందని ముఖ్యంగా మహిళలు, బాలికలకు అభద్రతా భావం కల్పిస్తుందని చెప్పారు. క్రిమి కీటకాలు భారిన పడే అవకాశాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, వాటిలో పెద్ద ఎత్తున సభ్యులు ఉన్నారని వారి నుండి చైతన్యం మొదలు కావాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంలో ఆదర్శంగా నిలిచి "మహిళా ఆత్మ గౌరవ సంఘాలు" ఏర్పాటు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యం నాయుడును ఆదేశించారు. "మా మరుగుదొడ్డి - మా ఆత్మ గౌరవం" నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. మరుగుదొడ్లను చక్కగా, పరిశుభ్రంగా తీర్చిదిద్ది ఉత్తమ మరుగుదొడ్ల పోటీల్లో విజయం సాధించాలని అన్నారు.

స్వచ్ఛ సుందర పార్వతీపురంకు సహకరించాలి : స్వచ్ఛ సుందర పార్వతీపురం (ఎస్.ఎస్.పి) జిల్లా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. దీనిని ప్రతి గ్రామంలో చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి. కొండలరావును ఆదేశించారు. ప్రజలను సంసిద్ధులను చేయాలని, సహజ సిద్ధంగా లభించిన కూరగాయలు తదితర వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను వేరు చేయడం, వాటిని పచ్చ, ఎర్ర బుట్టలలో వేయడం అలవాటుగా మారాలని అన్నారు. స్వచ్ఛ ఆంధ్రా మిషన్ సలహాదారు సి శ్రీనివాసన్ జిల్లాలో పలు అంశాలను అధ్యయనం చేసి తగిన సూచనలు సలహాలు ఇస్తారని అన్నారు. రానున్న ఆరు నెలల కాలంలో ప్రతి ఒక్కరికీ స్పష్టమైన అవగాహన ఉండాలని అన్నారు. అవసరం మేరకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఆసక్తి గల యువతను ఎస్.ఎస్.పి సమన్వయ కర్తలుగా గ్రామాల్లో నియమించి పెద్ద ఎత్తున కార్యక్రమం సాగుటకు యోచిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు లేదా గ్రామ పంచాయతీ స్థాయిలో సేంద్రియ ఎరువులు తయారీ విధానం ఏర్పాటు చేసి వాణిజ్య, వ్యాపార స్థాయికి తీసుకువెళ్ళుటకు అంకిత భావంతో కృషి చేయాలని కోరారు. సుస్థిరత సాధించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను డిసెంబరు 1 నాటికి తయారు చేయాలని ఆదేశించారు.

మైనింగ్ అనుమతులపై ఐఏఎస్ అధికారితో విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర -పార్వతీపురంటౌన్: మండలంలోని బడిదేవరకొండ మైనింగ్ అనుమతులపై ఐఏఎస్ అధికారితో విచారణ చేపట్టాలని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఆదాడ మోహనరావు జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిదేవరకొండ అక్రమ మైనింగ్ ఆపాలని కొన్ని సంవత్సరాల నుంచి ప్రజలు, ప్రజాసంఘాలు జనసేన పార్టీ పోరాటాలు చేస్తున్నాయనీ మైనింగ్ అనుమతులు ఎలా ఇచ్చారో ఎన్ని సర్వే నంబర్లు అటవీ శాఖ భూమి ఉందో పోడి పట్టాలు ఎన్ని గ్రామాలకు ఇచ్చారో మైనింగ్ అనుమతులు ముందు ఎందుకు రద్దు చేశారో మళ్లీ ఇప్పుడు ఎందుకు పునరుద్ధరణ చేశారో పూర్తి సమాచారం తెలుసుకోవడానికి మైనింగ్ కార్యాలయం చుట్టూ తిరిగిన తగిన సమాచారం ఇవ్వకపోగా అధికారులందరూ రెండు నెలల నుంచి సెలవుల్లో ఉన్నారు మా దగ్గర ఎటువంటి సమాచారం లేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు.జిల్లా మైనింగ్ అధికారులు సెలవల్లో ఉండడానికి కారణం ఏమిటో తెలియడం లేదు దీనిపై పలు అనుమానాలకి దారి తీస్తున్నాయని,దీనిపై ఐఏఎస్ అధికారితో సమగ్రమైన దర్యాప్తు నిర్వహించాలని జనవాణి కార్యక్రమంలోజనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఎంఎస్ఎంఏ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ కి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

నాణ్యతతో గోకులం నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి : ఐటిడిఏ పివో

విశాలాంధ్ర - సీతంపేట: ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న గోకులం నిర్మాణాలను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన సీతంపేట మండలంలోని కుడ్డపల్లి, దేవనాపురం, వలగజ్జి గ్రామాల్లో చేపడుతున్న గోకులం నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ గోకులం నిర్మాణాల్లో నాణ్యత లోపించకూడదని సూచించారు. నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంకా ప్రారంభం కాని గోకులాల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

లేవుట్‌లో ఆక్రమణలను తొలగించండి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్ : జగనన్న కాలనీలోని జి. లేఅవుట్ లో బడికి,గుడికి ఉంచిన స్థలంలో ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసరాజు కి పట్టణ సిపిఎం కమిటీ కార్యదర్శి గొర్లి వెంకటరమణ,పట్టణ కమిటీ సభ్యులు పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, సంచాన ఉమా, చౌక్కాపు వెంకటరమణ కలసి వినతిపత్రం అందజేశారు. కొత్తవలస గ్రామం సర్వే నెంబరు 188-1,3.లో జగవన్న కాలని ప్రభుత్వం నిర్మించింది. ఎక్సంట్ ఎ 4-66. సెంటు విస్తీర్ణం కలిగిన భూమిలో సుమారు 248 మందిని గుర్తించి స్థలాలు కేటాయించారు, మిగిలిన భూమి 45 సెంట్లు, 16 సెంట్లు అక్కడ నివాసం ఉండే ప్రజలకు భవిష్యత్ అవసరముల నిమిత్తం అనగాబడి, గుడి, పార్కు వంటివి కోసం ఉంచారు.ఉంచిన మొత్తం 61 సెంట్ల భూమిలో ఆక్రమణ దారులు భవంతులు నిర్మించారని మాయొక్క పరిశీలనలో తేలిందన్నారు.ప్రభుత్వం ప్రజల అవసరముల నిమిత్తం ఉంచిన భూమిలో విచారణ చేపట్టి ఆక్రమణలు తొలగించి చర్యలు చేపట్టాలని కోరారు.

మినీ జాబ్ మేలా

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువుకొని 18 నిండి 26 సంవత్సరాలు ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకులు తేదీ 22-11-2024వ తేదీన అనగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఎపిఎస్ఎస్.డిసి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె. సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఈ యొక్క మినీ జాబ్ మేళా లో కంపెనీ ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందని కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ మరియు యువకులకు తమ వివరములను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా కోరారు. మరిన్ని వివరములకు 9494777553 నందు సంప్రదించవలసినదిగా తెలిపారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేవరకు సీపీఐ పోరాడుతుంది

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జీవన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పేద ప్రజలకు ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇచ్చేవరకు సిపిఐ పార్టీ పోరాడుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ అన్నారు. పట్టణంలోని పేదలకు నివాసానికి రెండు సెంట్లు ఇచ్చి, ఎన్నికల హామీని అమలుచేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని 7వార్డులో ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని వ్యక్తిగత అర్జీలు వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎమ్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్యతో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది ఉన్నారన్నారు. పట్టణంలో ఎక్కువ వార్డుల్లో ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కష్టంతో మెసలడం జరుగుతుంది పార్వతీపురం జిల్లా కేంద్రంగా మారినప్పటి నుండి పట్టణాల్లో ఉన్న పేదలందరూ కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేకమార్లు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం అన్యాయం అన్నారు. పట్టణంలో పేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేసి ఇచ్చేంతవరకు వివిధ దశలో ప్రజాపోరాట నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో దంగబద్ర గ్రామంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని గిరిజన సంఘం నాయకులు కూరంగి సీతారామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జియ్యమ్మవలస మండలంలో వరి పండించిన రైతులకు మద్దత్తు దర అందడం లేదని దానికి కారణం మండలంలో ఉన్న రైస్ మిల్లు యజమానులు అధికార పార్టీలకు చెందిన వారని అన్నారు. ప్రభుత్వం క్వింటా దాన్యం రూ.2300 మద్దత్తు ధర ప్రకటిస్తే రైతులకు అందింది మాత్రం రూ.1800 వుంటుందని అంటే ఒక బస్తా వద్ద రైతు రూ.500 నష్టపోతున్నారని తూకంలో మరో 5 కేజీలు దాన్యం అదనంగా తీసుకుంటారని మొత్తం ఒక బస్తా వద్ద రైతు రూ.600 దాటి నష్టపోతున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ధాన్యం మద్దత్తా ధరకు కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే రైతులను పెద్ద ఎత్తున కదిలించి కలక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పంచాయతీ పెదఘూశిల రెవెన్యూ పరిధిలోని భూముల వివాదం

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో పెదఘూశిల రెవెన్యూ పరిధిలోని వివాదం చోటు చేసుకున్న భూములను బుధవారం మండలతహసీల్దార్ షేక్ ఇబ్రహీం తమ సిబ్బందితో వచ్చి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కొండ పుట్టి కి చెందిన దళితుల తరఫున ఆర్సిఎస్ జిల్లా కార్యదర్శి దంతులూరి వర్మ సమక్షంలో ఈ భూములను పరిశీలించారు. రైతు భాగవతల నరసింహులు కు చెందిన సుమారు రెండు ఎకరాల భూమికి ఎఫ్ లైన్ కు దరఖాస్తు చేసుకోమని తాసిల్దార్ రైతుకు సూచించారు. జిరాయితీ భూములు పంట నష్టం పరిచిన వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు తెలియచేసి స్కెచ్ రిపోర్టును అందజేస్తామని తెలిపారు. వివాదానికి చోటు చేసుకున్న గడ్డ పోరంబోకు భూమికి 145 నోటీసులో ఉంచుతామని ఆయన తెలిపారు. ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి వర్మ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు గతంలో సర్వే చేసి ఉంటే ఈ భూ తగాదాలు ఏర్పడేవే కాదని ఆయన అన్నారు. జిరాయితీ భూములపై ఎప్పుడు ఆర్సిఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా ఆక్రమణకు పూనుకోమని అన్నారు. జిరాతి భూమికి ఆనుకుని ఉన్న ఎల్పిసి భూమి నష్టం పై కూడా పోలీసులకు విచారణకు ఆదేశించామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ లింగమూర్తి, స్థానిక సర్వే అసిస్టెంట్ మనీషా, సురేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై నిరంతర దాడులు

విశాలాంధ్ర-సీతానగరం/గరుగుబిల్లి : సీతానగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల మూడు మండలాల్లో బెల్ట్ షాపులపై నిరంతర దాడులు చేయడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ డి.పద్మావతి తెలిపారు. బుధవారం సీతానగరం మండలంలో బూర్జ, సీతానగరంలో రెండు మద్యం షాపులను, గరుగుబిల్లి మండలంలో రావివలస, ఉల్లిబద్ర, గరుగుబిల్లి ప్రైవేట్ మద్యం షాపులను ఆసక్మికతనిఖీలు నిర్వహించామని చెప్పారు. షాపులో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని, రికార్డులన్నీ ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచాలని , 21 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే మద్యం అమ్మాలని ఆదేశించడం జరిగినదన్నారు. సీతానగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అక్రమ మద్యం అమ్మకాలు మరియు నాటు సారాయి విక్రయాలు జరిగినచో మరియు ప్రైవేట్ మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినచో 944090 2373 నెంబర్ కి సమాచార ఇవ్వాలని కోరారు.

జిసిసి సహకార డైరెక్టర్‌గా రాజారావు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : గిరిజన సహకార సంస్థలోని డైరెక్టర్‌గా నియమితులైన అల్లూరి జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావుకు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొర్ర గాసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఘాసి మాట్లాడుతూ ప్రజాసేవకే అంకితం నిరంతరం సేవాభావంతోనే పనిచేస్తున్న వ్యక్తి రాజారావుని ఆయన కొనియాడారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం గిరిజన గిరిజన సహకార సంస్థలోని డైరెక్టర్గా నియమించడం ఎంతో శుభ పరిమాణం అని ఆయన చెప్పారు. సహకార సంస్థ అభివృద్ధికి బాటలు వేసి గిరిజన రైతుల ఆర్థిక పురోగతికి తోడ్పాటు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిసోయి.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వై.రామవరం: వై.రామవరం శాఖా గ్రంథాలయంలో 57 గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిసినట్లు గ్రంథాలయ అధికారిని జర్తా సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధరకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వర కృప చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

గంగవరం : గ్రంథాలయం అంటే విజ్ఞాన భాండాగారం అని

గ్రంథాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నారు. గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలను పట్టించడం వల్ల విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని ఆమె అన్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఎన్నో రకాల పుస్తకాలు గ్రంథాలయంలో లభిస్తాయి అన్నారు వీటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిని గంగా భవాని మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నంబర్ 14 నుండి 20వ తేదీ వరకు రోజులపాటు నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, దేశభక్తి గేయాలు, చిత్రలేఖనం, కథలు, వంటి అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగిందని పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు, అతిథులకు జ్ఞాపికలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కూనవరం : కూనవరం శాఖాగ్రంథాలయం లైబ్రీయన్ మాదేటి

గోవిందరాజులు అధ్యక్షతన 57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా ఈటీఆర్ఓ రామాంజనేయ ప్రసాద్, కూనవరం సెక్రటరీ సురేష్, డాక్టర్ వెంకయ్య, గ్రామ సచివాలయ వెల్ఫేర్ సాయిలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రంథ పఠనం నేర్చుకోవాలని గ్రంథ పఠనం ద్వారా విజ్ఞానం మానసిక ఉల్లాసం పొందుతారని తద్వారా ప్రతి విద్యార్థి భవిష్యత్తులో విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, డిబేట్, రంగవల్లిక, వేషధారణలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పూర్వపు విద్యార్థులు సీనియర్ పాఠకులు బీడీసీ కాచారం సూదిపాక శ్రీనివాసరావు స్టాఫ్ సత్యవరపు నాగరాజు పాల్గొన్నారు.

చింతూరు : చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు డా.కె.రత్న మాణిక్యం తెలియజేసారు. ఈకార్యక్రమంలో తొలుత గ్రంథాలయం పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత గ్రంథాలయాలను ఉపయోగించుకుంటూ, విజ్ఞాన సమూపార్జనతో మంచి ఉద్యోగాలు సంపాదించుకోవచ్చన్నారు. అయితే నేడు విద్యార్థులలో పుస్తకపఠనం అలవాటు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లిశేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల జీవితంలో మంచిగా స్థిరపడటానికి గ్రంథాలయాలు వారధిలాగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతూరు శాఖాగ్రంథాలయ అధికారి ఎమ్

గోవిందారాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు లాంటివి అన్నారు, గ్రంథాలయాలలో ఎటువంటి ఖర్చు లేకుండా విద్యార్థులకు అవసరమైన అనేక రకాల పుస్తకాలను చదువుకొని ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. ఆర్థశాస్త్ర అధ్యాపకులు జి.వెంకట్రావు మాట్లాడుతూ గ్రంథాలయం ఒక మహాసముద్రం లాంటి అలలుతో కూడిన పుస్తక బాండగారము అని, పుస్తకముల ద్వారా విశేషమైన జ్ఞానాన్ని సంపాదించ వచ్చునన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్,వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథి గ్రంథాలయ అధికారిని సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్ చార్జ్ బి.ఎస్. నాయుడు, కె.శ్రీదేవి, ఆర్‌సి హెచ్ నాగేశ్వరావు, డా.వై.పద్మ, జి.హారతి, కె.శకుంతల, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ, కె.శ్రీలక్ష్మి, ఆర్.మౌనిక, జి.సాయికుమార్, పి.అలివేలు, బి.శ్రీనివాసరావు, పి.సుభద్ర, ఎన్.మూర్తి, వి.శీనయ్య, తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కొమరాడ : ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు శాఖ

గ్రంథాలయం వారోత్సవాలు వారం రోజులు పాటు ఘనంగా నిర్వహించారు బుధవారం ముగింపు గంధాలయ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా జడ్పీహెచ్ కొమరాడ ప్రధానోపాధ్యాయులు ఓలేటి సుధాకర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శాఖ గ్రంథాలయం ద్వారా విద్యార్థులు యువతి యువకులు మంచి పుస్తకాలు చదవడం వల్ల పోటీ పరీక్షలు సంబంధించిన శాఖ గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని ఎప్పుడైనా యువత శాఖా గ్రంథాలయం రోజు రావడం అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నంత శిఖరాలకు చేరుకుంటారని ఆయన అన్నారు అలాగే గ్రంథాలయం వారోత్సవాలు చివరి రోజుని విద్యార్థులకు ఆటలుపోటీలు నిర్వహించారు పోటీలో గెలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయ చేతులుమీదగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం అధికారి ఏ ధర్మారావు ఉపాధ్యాయులు సిహెచ్ రామకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నాగవంశం శంకర్రావు, సిఐటీయు గౌరవ అధ్యక్షులు గొర్లి వెంకటరమణ మున్సిపల్ కమీషనరు జి.శ్రీనివాసరాజుకి, సానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాత్రిపూట పారిశుధ్య నిర్వహన పనులు చేస్తున్న 8 మందికి ఏరకమైన రక్షణ లేకుండా పనులు చేస్తున్నారని, వీళ్ళు 8 సంవత్సములుగా పనిచేస్తున్నారని,9 మంది చేసేవారని అందులో ఒకరు చనిపోయారని, 9 మంది చేసెపనిని 8 మంది చేత చేయిస్తున్నారని,పనిభారం పెరిగిందని, రాత్రిపూట పనిచేయడం వలన వాహనముల వలన ప్రమాదంగా ఉందని,పండగపూట కూడ శలవులు లేవని కావున వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ పారిశుధ్య పగటిపూట పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులైన 11 మందికి 2024 జనవరి నెల జీతం ఇవ్వాలని, ఆదివారం శలవు ఇవ్వాలని, సమ్మెకాలం జీతం ఇవ్వాలని, సి యల్ ఇవ్వాలని, తుపాకుల జాను,పరిమిక నరేష్‌లకు 16 రోజుల సమ్మె జీతం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సింహాచలం, పదాల గాంధీ, మామిడి శివ, కార్మికులు సిఐటీయు పట్టణ నాయకులు బంకురు సూరిబాబు, పట్టణ పౌర సంక్షేమ సంఘ అధ్యక్ష,కార్యదర్సులు సంచాన ఉమా, పాకల సన్యాసిరావులు పాల్గొన్నారు.

సమిష్టిగా సమన్వయంతో పనిచేయండి

గ్రామ వార్డు సచివాలయాల జిల్లా ప్రత్యేక అధికారి రామగోపాల్

విశాలాంధ్ర-సాలూరు : సచివాలయం ఉద్యోగులందరూ సమిష్టిగా సమన్వయంతో పని చేయాలని గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి బి.రామగోపాల్ తెలిపారు. బుధవారం సాలూరు నియోజకవర్గంలో మక్కువ, సాలూరు పట్టణం, మండలం, పాచిపెంట మండలంలో వేరువేరుగా సచివాలయ ఉద్యోగులతో ఆయా మండల మున్సిపల్ కార్యాలయలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న హౌస్ హెల్త్ జియో లోకేషన్ సర్వే, ఎన్పీసిఐ లింకింగ్ ,స్కూల్ ఇన్స్పెక్షన్, సచివాలయం ఉద్యోగుల హాజరు , ఏపీ సేవా సర్వీసుల డబ్బులు చెల్లింపు,సామాజిక మరుగుదొడ్ల ఇతర అంశాలపై సమీక్షించారు. సర్వేల్లో వెనుకబాటుపై క్షేత్రస్థాయిలో కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో సర్వేల్లో పురోభివృద్ధి సాధించుటకు సచివాలయం ఉద్యోగులు తీసుకోవలసిన చర్యలను కూలంకుషంగా వివరించారు. క్షేత్రస్థాయిలో బయోమెట్రిక్ డివైస్లు పనిచేయకపోవడం వల్ల సర్వేలో జాప్యం జరుగుతుందని ,తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు సచివాలయం ఉద్యోగులు వారి సమస్యలను స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చారు. మీ సమస్యలను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు కలెక్టర్ గారి ఆదేశాలతో తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ జిల్లా సమన్వయకర్త వి చిట్టిబాబు, మండల మున్సిపల్ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- వీఆర్వోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా విష్ణు నాగబాబు

- వీఆర్వోల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు సోమలింగం

విశాలాంధ్ర-చింతపల్లి : రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వీఆర్వోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్ విష్ణు, నాగబాబులు అన్నారు. వీఆర్వోల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు టి సోమలింగం ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన వీఆర్వోల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలలో ఎస్ విష్ణును అధ్యక్షునిగా, నాగబాబును కార్యదర్శిగా, పూర్ణచంద్ర రావును కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, అదేక్రమంలో బి వెంకటరమణ, మానవతి, నాగమ్మలను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు విష్ణు, నాగబాబులు మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించిన డివిజన్ ఉపాధ్యక్షుడు సోమలింగం, సహకరించిన అన్ని పంచాయతీల వీఆర్వోలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

సీఆర్‌టీలుగా గుర్తించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాలు, అధ్యాపకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పార్వతీపురం ఐటీడిఏ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు నిమ్మక దివాకర్, అరసాడ రమేష్, సహాయ కార్యదర్శి రాయల వెంకట్ తదితరులు మాట్లాడుతూ గత 15-20 ఏళ్లుగా చాలి చాలని వేతనాలతో గిరిజన విద్యార్థులకు 24 గంటలు విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. ఈనేపథ్యంలో తమని కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. తమ పోస్టులను డిఎస్సీ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. నిరసన దీక్షలకు మద్దతు, సంఘీభావం తెలిపిన గిరిజన సంక్షేమ సంఘ ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు మాట్లాడుతూ గిరిజన గురుకుల పాఠశాల /కళాశాల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల, అధ్యాపకులవి న్యాయమైన డిమాండ్స్ అని వాటిని తీర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం, విద్యా, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, జ్యోతి, మీనా, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : ఆశ వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ఆశ వర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డా. జగన్మోహన్ రావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆశా అధ్యక్ష కార్యదర్శులు గౌరీశ్వరి శివాని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు యూనియన్ నాయకులు కె. బృందా, రజిని మాట్లాడుతూ ఆశ వర్కర్లకు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పని భారం తగ్గించాలని, కొత్త సెల్‌ఫోన్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులు ఇతర సమస్యల పరిష్కారం చేయాలని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు గిరిజన ప్రాంతంలో ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ఇస్తున్న 4,000 రూపాయలు వేతనం కూడా ప్రతి నెల రావడం లేదని, గతంలో బకాయి పడ్డ 21 నెలలు పెండింగ్ జీతాలు అప్పుడు ఇప్పుడు అని చెల్లిస్తామని చెబుతున్నారు తప్ప ఇవ్వలేదని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశలుగా గుర్తించాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు కమ్యూనిటీ ఎంత వర్కర్లకు 26 వేల రూపాయలు జీతం ఉద్యోగ భద్రత ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు సిఐటీయు జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు, కోసాధికారి గొర్లి వెంకటరమణ, నాయకులు బంకుర సూరిబాబు, కొల్లి సాంబమూర్తి, లక్ష్మి, భాగ్యం, సౌజన్య, ప్రమేయాల గౌరీ, గంగాభవాని, అబ్దుల్లా, అరుణ, కరుణ, సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శియమ్మల మన్మధరావు, తదితర ఆశాలు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ మత్స్య దినోత్సవం

విశాలాంధ్ర-బెలగాం: అంతర్జాతీయ మత్స్య దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్య అధికారి వేముల తిరుపతయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం సెల్లార్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ సంవత్సరం నవంబర్ 21న అంతర్జాతీయ మత్స్య దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి, సంక్షేమానికి, మత్స్య పరిశ్రమకు సంపూర్ణ సహకారం ఉండాలనే ఉద్దేశ్యంతో మత్స్య దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. మత్స్య సంపద ప్రాముఖ్యత, చేపలలో గల పోషక విలువలు తెలియపరచడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, మత్స్యకార సంఘాలు హాజరు అవుతున్నారని చెప్పారు.

గురమంద విశ్వనాథస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

విశాలాంధ్ర-వై.రామవరం : మండలంలోని అటవీప్రాంతంలో నెలకొని ఉన్న గుర మంద విశ్వనాథ స్వామి ఆలయంలో మంగళవారం ఆరుద్ర నక్షత్రంలో రుద్రాభిషేకం, రుద్ర హెూమం, శివపార్వతుల కళ్యాణంలను ఆలయకమిటి సభ్యులు ఘనంగా జరిపించారు. వేదపండితుల పల్లావ ఘాల రామకృష్ణశర్మ శాస్త్రోక్తంగా ఈ పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, తహసీల్దార్ వేణుగోపాల్, డాక్టర్ చైతన్య, అడ్డతీగల మాజీ ఎంపీపీ అన్నం సత్యనారాయణ, ఆలయ కమిటి ఛైర్మెన్ పల్లాల వెంకటరమణారెడ్డి, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వివోఏలా బకాయి వేతనాలు చెల్లించాలి

కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలి : సీఐటీయూ

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు డివిజన్ పరిధిలో ఉన్నటువంటి వివో ఎల సమస్యలు పరిష్కరించాలని. విఓఏ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి ఐటిడిఏ వరకు ర్యాలీజరిగింది. ఈర్యాలీకి ముఖ్య అతిథులు రంపచోడవరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివో ఎలా ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాలు కాల పరిమితి సర్కులర్‌ను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో 28 వేల మంది వివోఏలు పొదుపు సంఘాలు మహిళలకు దీర్ఘకాలంగా సేవలందిస్తూ వారి ఆర్థిక ఉన్నతికి తోడ్పడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం మూడు సంవత్సరాల వివోఏలుగా పనిచేసిన వారిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని. 2019 నవంబర్లో సర్కులర్‌ను జారీ చేశారు. నాటి నుండి నేటి వరకు కాలపరిమితి సర్కులర్ రద్దు జరిగింది. దీంతో ఉద్యోగ భద్రత. హెచ్ ఆర్ పాలసీ అమలు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం. జెండర్ పేరుతో తొలగింపులు జరిగాయి. తొలగింపులు ఆపాలని తదితర డిమాండ్లు సాధనకై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నాని ప్రభుత్వానికి వినతి పత్రంలో అందజేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కాల పరిమితి సర్కులర్‌ను రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. సర్కులర్ ను రద్దు చేసి వివోఏల ఉపాధిని కాపాడాలని అక్రమ తొలగింపు ఆపాలని.

బకాయి వేతనాలు చెల్లించాలి. అక్రమంగా తొలగించిన వారిని తిరిగి వీధుల్లోకి తీసుకోవాలి. మహిళ మార్టులలో బలవంతపు సరుకుల కొనుగోలు ఆపాలి. నిబంధనలకు విరుద్ధంగా వివోఏ లను తొలగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాన డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏ ఏఓకి అందజేశారు. అనంతరం ఏవో మాట్లాడుతూ పై అధికారులకి మీ వివోఏల సమస్యలు లెటర్ ద్వారా తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్. వివోఏల యూనియన్ జిల్లా అధ్యక్షులు గొర్రె లక్ష్మయ్య. వివో ఎలా నాలుగు మండలాల యూనియన్ లీడర్లు దూలమ్మ. దుర్గాదేవి, శ్రీను, లీలావతి, కొండమ్మ, జ్యోతి, మనీ, సుందరి, బాబు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ, ఏపీఓ, గుత్తేదారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి : ఆదివాసీ జెఏసి

విశాలాంధ్ర-జీకే విధి : ఎంపీడీఓ, ఏపిఓ, గుత్తేదారుడు పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు. గూడెం కొత్త వీధి మండలస్థాయి ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పాల్గొన్న రాజబాబు మాట్లాడుతూ మండలంలో దేవరాపల్లి పంచాయతీ పరిధిలోని దేవరాపల్లి, గూనవాయిలంక గ్రామంలలో సిసి రోడ్లు వేయకుండానే వేసినట్లు గుత్తేదారుడు బిల్లులను మార్చుకొన్నారన్నారు. ఎంబుక్ చేయలేదని ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారన్నారు. ఉపాధిహామీ పథకం పనుల్లో మొదటి కీ ఏపీఓ తర్వాత కీ ఎంపీడీఓ పెడతారని, ఈ ఇద్దరి ప్రమేయంతోనే గుత్తేదారుడుకి బిల్లు అందిందన్నారు. చిన్న చిన్న తప్పులు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో కింద స్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవడంతో పాటు రికవరీ చేస్తున్నారని, ప్రతీచోటా సామాన్యులే బలి అయ్యేటట్లు ఇక్కడ కూడా కింది స్థాయి సిబ్బంది పైనే చర్యలుండటం బాధాకరం అన్నారు. ఎంపీడీఓ, ఏపీఓతో పాటు సంబంధిత అధికారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని,ఈ విషయాన్ని ప్రత్యేకంగా విచారణ జరిపించాలని, ఇక్కడే కాకుండా మండలంలోని జరిగిన ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలు జరిగినట్లు ఆధారాలు ఉన్నాయని, వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జెఏసి మండల కన్వీనర్ కొర్ర బలరాం, దేవరాపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు, ఇంగువ రామారావు, మొట్టడం రామక్రిష్ణ, సత్యనారాయణ, శాంతిబాబు, రామరావు, రామక్రిష్ణ, సంతోష్, క్రిష్ణలతో పాటు మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత విఆర్ఓ, సర్వేయర్లదే

తహసిల్దార్ రామకృష్ణ

విశాలాంధ్ర-జీకే విధి : తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం తహసిల్దార్ టి రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆపార్ ఐడీల నమోదుకు జనన ధ్రువపత్రాల జారీలో జాప్యం జరగకూడదన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత విఆర్వోలు, సర్వేయర్లదే అని తెలియజేశారు. ఇప్పటిదాకా గిరిజనులకు మంజూరు చేసిన అటవీ హక్కుల భూమి పత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీకోసం కార్యక్రమంలో పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి ఎండార్స్మెంట్ ద్వారా పరిష్కారం చేయాలని అలాగే భూముల మ్యూటేషన్లు వేగవంతం చేయాలని సూచించారు. మండలంలో అక్రమ మైనింగ్ చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సీతారాం,రీసర్వే డిటీ దుమ్ముతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

జీకేవీధి సీఐ వరప్రసాద్



విశాలాంధ్ర-సీలేరు : గంజాయి సాగు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు జీకేవీధి సీఐ పీ.వరప్రసాద్ తెలిపారు. జీకేవీధి సీఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా సీలేరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీకేవీధి మండల పరిధిలో గంజాయి సాగు అక్రమ రవాణాకు ఎవరు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడటం హేయమైన చర్య అని, అటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు ఎస్సై రవీంద్ర సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వికాస్ పాండే సిబ్బందితో సమావేశమై స్టేషన్ భద్రత తదితర అంశాలపై ఆరా తీశారు.

ఆరోగ్యంతోనే లక్ష్యాలు సాధించగలం

విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థుల అభ్యసన మరియు పురోగతి లక్ష్యాలకు అనారోగ్య సమస్యలు అవరోధం కాకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయ పార్వతి అన్నారు. పార్వతీపురం మండలంలోని తాళ్ళబురిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సందర్శించారు. ఉపాధ్యాయ, వైద్య సిబ్బందితో సమీక్షించి విద్యార్థుల ఆరోగ్యం, పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతం, ప్రగతి నివేదికల వివరాలు రికార్డుల్లో పరిశీలించారు. తరగతుల వారీగా హీమోగ్లోబిన్ రక్త పరీక్షల నివేదికలు పరిశీలించారు. రక్తహీనతతో ఉన్న విద్యార్థినితో మాట్లాడి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు లభ్యతను అడిగి తెలుసుకొని ప్రతీ వారం విద్యార్థులకు తప్పకుండా ఐరన్ మాత్రలు వేయించాలన్నారు. పరీక్షల్లో పొందిన మార్కుల వారీగా విద్యార్థుల సంఖ్యను గమనించి, తక్కువ గ్రేడ్ పొందిన విద్యార్థులకు అందుకు గల కారణాలపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఆరోగ్య సమస్యలతో ఎవరైనా ఇబ్బంది పడుతున్నారా అని అడుగగా, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో ఉన్న ఇద్దరు విద్యార్థులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న

భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో త్రాగు నీటి స్వచ్ఛత పరీక్షలను వైద్య సిబ్బందిచే చేయించారు. విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, ఆరోగ్య పరమైన అంశాలపై అవగాహన కల్పిస్తూ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. వైద్య, ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో విద్యార్థుల ఆరోగ్యం పై పర్యవేక్షణ ఉండాలని, ఏ చిన్న అనారోగ్య లక్షణాలను గుర్తించినా వెంటనే తగు చికిత్స అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అనారోగ్య సమస్యలు విద్యార్థుల చదువుకు ఆటంకం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు,ప్రధానోపాధ్యాయులు జి. అరుంధతి, డెమో యోగీశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది పి. భూలక్ష్మి, బి. సుశీల తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం : సైబర్ నేరాలు పై అప్రమత్తంగా ఉండాలని కోరుతూ సీతానగరం పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మండలంలోని మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, కృష్ణరాయపురం గ్రామములో ప్రజలకు యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. రోడ్డు నియమనిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ రాజేష్ తెలిపారు. వాహనదారులు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి వాహనాలు నడపాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు పెద్ద ఎత్తున నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అన్ని వర్గాలవారు

అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ వైపు వెళ్ళవద్దని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాసరావు,లక్ష్మణరావులు పోలీస్ సిబ్బంది పద్మ,జయలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేనలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర-దేవీపట్నం : రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం కచ్చులూరు గ్రామంలో యువత జనసేన మండల పార్టీ అధ్యక్షులు శారపు వెంకట రాయుడు ఆధ్వర్యంలో బుధవారం జనసేన పార్టీలో చేరారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం లో మేము సైతం అంటూ యువత ముందుకు రావాలని రాయుడు పిలుపునిచ్చారు. అవినీతి రహిత సమాజం కోసం యువత ముందడుగు వేసి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు కారం దుర్గా ప్రసాద్ సురేష్ రెడ్డి రాజేష్ రెడ్డి పోతు రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాలంటీర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్‌లను గత ప్రభుత్వం తీసుకున్నదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వాలంటీర్లను నిర్లక్ష్యం చేసిందని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్. ఏపీ గ్రామ వార్డు వాలంటీర్స్ పొడియం జానీ అన్నారు. బుధవారం మండలంలో జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సచివాలయం వాలంటీర్స్ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, సచివాలయం వాలంటీర్స్ ను విధుల్లో తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్ లకు రూ.10,000/- వేతనం చెల్లించాలని అన్నారు. ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ నాలుగు నెలలూ పెండింగ్ వేతనం రూ.10,000/- చొప్పున రూ.40,000/- వెంటనే చెల్లించాలని అన్నారు. లేనిచో సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్స్ సమస్యలు పరిష్కారించే వరకు పోరాడతామని హెచ్చరించారు. అనంతరం ఈ సదస్సుకి హాజరైన వాలంటీర్స్ విఆర్ పురం మండలానికి "ఏ.పి. గ్రామ వాలంటీర్స్ మండల కమిటీని ఎన్నుకున్నారు." అధ్యక్ష కార్యదర్శులుగా కథల జనార్దన్ రెడ్డి. కుడియం వెంకటేష్ ఎన్నికయ్యారు. 7మందితో కార్యదర్శి వర్గము, 20మందితో మండల కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలలో గల అలమండ పంచాయతీ పరిధిలో రావాడ రామభద్రపురం టిడబ్ల్యుఎహెచ్ బాలుర పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఎం.తిరుపతి, డిప్యూటీ వార్డెన్ ఎల్. గణపతిరావు తెలిపారు. జన జాతీయ గౌరవ దివస్‌లో భాగంగా పార్వతీపురం ఐటిడిఎ వారి సౌజన్యంతో ఐటిడిఎ స్థాయి క్రీడా మరియు సాంస్కృతిక జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరిలో రావాడ రామభద్రపురం పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న కిల్లక శ్రీకాంత్ వాలీబాల్‌నకు, ఏడవ తరగతి చదువుతున్న గోరపాడు దిలీప్ డ్రాయింగ్‌కు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి జిల్లా డిప్యూటీ డిఇఓ. మోహన్ రాయుడు, ఎటిడబ్ల్యు కె. శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ రుగడ శ్రీనివాసరావు, పిడి బొద్దాన శ్రీదేవి పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరా

విశాలాంధ్ర-పార్వతీపురం : గ్రామాలకు పూర్తి స్థాయిలో త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం కార్యనిర్వహక ఇంజనీరు ఓ. ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బలిజిపేట మండలం అంపావల్లి గ్రామంలోని అంపావల్లి సిపిడబ్ల్యూఎస్ పథకం ద్వారా ఖైరిపురం, వంజరంపేట, పెదపెంకి, శివడవలస,పక్కి గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. గ్రామం చివరలో ఏసీ పంపింగ్ మెయిన్ లీకేజీ వల్ల నీటికి అంతరాయం కలుగుతోందని తెలిపారు. మరమ్మతులకు పైపుల స్థానంలో కొత్త పైపులను ఏర్పాటు చేసి త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. బలిజిపేట మండలం అంపావల్లి గ్రామంలో ఉన్న వెంగళరాయపురం ఇతర గ్రామాలకు సిపిడబ్ల్యూఎస్ పథకం ద్వారా జనార్దనవలస, చిలకలపల్లి, బలిజిపేట, పలగర, వెంగాపురం గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. వెంగళరాయపురం-చిలకలపల్లి గ్రామం మధ్య వ్యవసాయ క్షేత్రం వద్ద పీవీసీ పంపింగ్ మెయిన్ లైన్ పగిలిపోవడంతో పైప్ లీకేజీ అయ్యి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో లీకేజీలను పరిశీలించడం జరిగిందన్నారు. తక్షణమే పగిలిన పైప్‌ల స్థానంలో కొత్త పైప్ లను ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలకు త్రాగునీటి సరఫరాను పునఃప్రారంభించామని వివరించారు. సిపిడబ్ల్యూఎస్ వెంగళరాయపురం వద్ద రెండు లీకేజీలను గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. తక్షణమే మరమ్మత్తులు చేస్తున్నామని గ్రామాలకు సిపిడబ్ల్యూఎస్ పథకం ద్వారా స్థానిక వనరుల సాయంతో పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేస్తున్నామన్నారు.

బాలల హక్కులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-బెలగాం : ప్రతిఒక్కరికీ బాలల హక్కులపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని లోక్ అదాలత్ సభ్యులు, సీనియర్ న్యాయవాది టి.జోగా రావు అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు బెలగాంలోని ఎంజెపి స్కూల్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. బాలలు ఆర్థిక, సామాజికపరంగా న్యాయం పొందేందుకు చట్టాలపై అవగాహన అవసరం అన్నారు. ఈవ్ టీజింగ్ వంటి చేష్టలతో ఇబ్బందులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. చట్టాలను దుర్వినియోగం చేసుకోకూడదన్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు నేరుగా న్యాయ సేవాధికార సంస్థకు సంప్రదించవచ్చని సూచించారు. అనంతరం బాలల హక్కులు, కార్మిక, గృహ హింస, ర్యాగింగ్ తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అంతకు ముందు వసతి గృహంలోని వంటశాల, డార్మేటరీ, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు ఎం. రాఘవేంద్ర, ఎం. వెంకటరమణ, ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాదిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం వేటుకూరు గ్రామంలో ఈనెల 19వ తారీఖున సంభవించిన అగ్ని ప్రమాదంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డొక్కలూరు హేమంత్ కుమార్ ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయాడు. విషయం తెలుసు కున్న రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షుడు మ టం విజయభాస్కర్ బాధిత కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మండల అధ్యక్షుడు గురుకు శేష్ కుమార్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా గురుకు శేషు కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న కారణంగా రాలేకపోయారని, విజయవాడ నుండి తిరిగి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శిస్తారని తెలిపారు. అలాగే ఎమ్మార్వోకి ఎమ్మెల్యే ఫోన్‌చేసి పరిస్థితిని వివరించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపు నుండి ఆదుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు గురుకుశేష్ కుమార్, జనసేన మండలాధ్యక్షుడు మల్లా దుర్గాప్రసాద్, మాజీ టిడిపి మండలాధ్యక్షుడు బీసెట్టి అప్పాజీ, స్టేట్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, మండల ప్రధాన కార్యదర్శిపొడియం శ్రీనుబాబు,మండల ఉపాధ్యక్షుడు కర్రీ సన్యాసి రెడ్డి, జనసేన యూత్ అధ్యక్షుడు బి సెట్టి సత్య కుమార్, యూనిట్ ఇంచార్జ్ అందాల సూర్యనారాయణ రెడ్డి, సారపు రాజన్న దొర, గురు హరి భాస్కర్ రావు పాల్గొన్నారు.

క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం : ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర-సీతంపేట : క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం ఏర్పడుతుందని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ఇటువంటి క్రీడల వల్ల క్రీడాకారుల మధ్య స్నేహబంధం మరింత బలపడుతుందని అన్నారు. ప్రతిరోజు క్రీడలు ఆడటం వలన ఆ రోజంతా మరింత ఉల్లాసంగా ఉంటామని ఆయన అన్నారు.ఇటీవల క్లస్టర్ స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ఐటిడిఏ స్థాయిలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 23 నుంచి 26 తేదీ వరకు విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు.వాలీబాల్, ఆర్చరీ, జావలిన్ త్రో విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించారు. దాంతోపాటు వ్యాసరచన, చిత్రలేఖనం వకృత్వ పోటీలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఏవో సునీల్, డిడి అన్నదొర, డిప్యూటీ డిఈవో నారాయుడు, ఏటిడబ్ల్యూవో మంగవేణి, ఏఎంవో కోటిబాబు, జిసిడివో రాములమ్మ, సీఎంవో చిరంజీవులు, స్పోర్ట్స్ ఇన్చార్జ్ జాకబ్ దయానందం, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు అధికారులతో సైబర్ నేరాల నియంత్రణపై జిల్లా ఎస్పీ సమావేశం

విశాలాంధ్ర-పార్వతీపురం : బ్యాంకులు వద్ద ,నగదు లావాదేవీలు జరిగే ఏటిఎం కేంద్రాలు వద్ద సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటుతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరని జిల్లా ఎస్పీ ఎం ఎస్ మాధవ్ రెడ్డి తెలిపారు. బుధవారంనాడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ జిల్లాలో ఉన్న వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు మేనేజర్లతో బ్యాంకులు వద్ద భద్రత ప్రమాణాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆర్థిక, సైబరు నేరాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లాలో నమోదవుతున్న సైబరు నేరాల నియంత్రణకు బ్యాంకు అధికారులు కూడా బాధ్యత వహించాలని, సైబరు కేసులను దర్యాప్తు చేసే పోలీసు అధికారులకు తమ సహాయ, సహకారాలను అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చోరీ లలో పోగొట్టుకున్న నగదు కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకుంటున్నారని. జిల్లాలో 2023 సం., సైబర్ నేరాల ద్వారా భాదితులు పోగొట్టుకున్న నగదు సుమారు రూ.1,15,27,069/-లు అయితే 2024 సం.,నికి సైబర్ నేరాల ద్వారా పోగొట్టుకున్న నగదు రూ.21,85,79,595/-లు అని తెలియజేసారు. రాబోయే రోజుల్లో ఈసంఖ్య ఇంకా ఘనీయంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంటూ,ఈ నేరాలను తగ్గుముఖం పట్టేలా,నగదు పోగొట్టుకున్న భాదితులకి న్యాయం చేసే దిశగా బ్యాంకు అధికారులు,పోలీస్ వారు సమన్వయంతో తగుచర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ముఖ్యంగా నిరక్ష్యరాసులు, గిరిజన ప్రాంతవాసులు మన పరిసర ప్రాంతలో ఎక్కువగా ఉన్నందున వారు రోజు వారి కష్టబడి సంపాదించిన సొత్తు అవగాహనా లోపం వళ్ళ పోగొట్టుకొని బాధపడుతున్నారని మోసగాళ్ళు కొత్త కొత్త తరహాల్లో మోసాలకు పాల్పడుతూ, ప్రజల నుండి డబ్బులను దోచేస్తున్నారని, ఈతరహా మోసాలను నియంత్రించేందుకు బ్యాంకు అధికారులు కూడా సకాలంలో స్పందించి, తమవంతు సహాయ, సహకారాలను పోలీసు అధికారులకు అందించాలని కోరారు. పోలీసు అధికారులు కూడా దర్యాప్తులో భాగంగానే బ్యాంకుల నుండి సమాచారాన్ని కోరడం జరుగుతుందన్న విషయాన్ని అధికార్లు గ్రహించాలన్నారు. దర్యాప్తు అధికారులు కోరిన సమాచారాన్ని బ్యాంకు అధికారులు సకాలంలో స్పందించి, అందించాలన్నారు. సమాచారాన్ని సకాలంలో ఇవ్వకుంటే మోసానికి పాల్పడిన వ్యక్తి తప్పించుకొనే అవకాశంతోపాటు నిందితుడి బ్యాంకు అకౌంటులో జమ అయిన నగదును ఇతర బ్యాంకు అకౌంట్లుకు ట్రాన్ఫర్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా నగదుని తిరిగి పొందే అవకాశాలు తక్కువని జిల్లా ఎస్పీ అన్నారు. అదేవిధంగా క్రొత్తగా బ్యాంకు అకౌంట్ ను ప్రారంభించే సమయంలో వారి గుర్తింపు కార్డులను పూర్తిగా వెరిఫై చేసిన తరువాతనే బ్యాంకు అకౌంట్ ప్రారంభమయ్యే విధంగా చూడాలన్నారు. నాన్ లోకల్ వ్యక్తులుకు బ్యాంకు అకౌంట్ మంజూరు చేసేటప్పుడు అనుమానం కలిగినయెడల లోకల్ స్టేషన్ కి సమాచారం అందజేయాలని మరియు ఎక్కువ మొత్తంలో నగదు లావాదేవీలు జరిపే అనుమానస్పద బ్యాంకు అకౌంట్లపై నిఘా పెట్టాలని బ్యాంక్ అకౌంట్ లో ఏమైనా అనుమానాస్పద నగదు బదిలీలు జరిగిన వెంటనే వినియోగదారులకు,పోలీసులకు తెలియజేయాలన్నారు. సైబర్ మోసాలకు సంబంధించిన కేసుల్లో సమయం చాలా ముఖ్యమైనదని, ఇవ్వాల్సిన సమాచారాన్ని సకాలంలో బ్యాంకు అధికారులు దర్యాప్తు అధికారులకు అందిస్తే, మోసాలకు పాల్పడిన నిందితులు పరారీ కాకుండా త్వరితగతిన పట్టుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఫేక్ లోన్ యాప్ ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్ లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం డిజిటల్ అరెస్టు, ఫెడెక్స్, బ్లూ డాట్ కొరియర్స్, లోన్ యాప్ మోసాలు, క్రెడిట్ కార్డు,ఓటిపి మోసాలు వంటి వాటి గురించి బ్యాంకు అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.బ్యాంకులు వద్ద భద్రత ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఏటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డు ను నియమించాలని ఆయనకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తించేటట్లు పర్యవేక్షణ ఉండాలన్నారు., 24×7 నిరంతరం సెక్యూరిటీ గార్డ్ విధులు ,సీసీ కెమెరాలు,అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులు,ఏటిఎం కేంద్రాలు పరిసరాలను కవర్ చేసేలా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని బ్యాంకులలో ఖాతా దారులు లావాదేవీలు జరిగే అవకాశం ఉన్న ప్రతి ప్రదేశాన్ని సీసీ కెమెరాలు ద్వార పర్యవేక్షించే లా ఉండాలన్నారు,వాటి పని తీరు పర్యవేక్షిస్తూ అవసరమైన డేటా నిల్వలను, రికార్డులు కేసులు దర్యాప్తులో భాగంగా పోలీసు వారికి అందించాలని కోరారు. బ్యాంకు ఖాతాదారులు ఎవరైనా ఆన్ లైన్ మోసాల బారిన పడి బ్యాంకులకు వచ్చినట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయించాలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) ఓ దిలీప్ కిరణ్ గారు,పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ రాంబాబు గార్లు, ఎస్బీ సిఐ రంగనాధం, డి.సి.ఆర్.బి సిఐ ఎర్రంనాయుడు,సైబర్ సెల్ సీఐ శ్రీనివాస్ మరియు జిల్లాల్లో ఉన్న పలు బ్యాంకు అధికారులు, కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

పంచాయతీల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : మండల పరిధిలో గల సుజనకోట పంచాయతీకి చెందిన బీట గ్రామంలో ఏనుగురాయి పంచాయతీకి చెందిన కొండపడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించామని వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరం దీనికి మనమంతా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలి. పోషక లోపాలు లేని ఆహారం కోసం నేలను ఆరోగ్యవంతంగా ఉంచాలి. నేల ఆరోగ్యం కాపాడాలి. సమగ్ర పోషక విలువలు కలిగిన పకృతి వ్యవసాయ ఉత్పత్తులు పండించి మన ఆరోగ్యాలు కాపాడవలసిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీ రమేష్ పశు వైద్య సిబ్బంది యమునా సచివాలయ సిబ్బంది వరహాలమ్మ శ్రీను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది దామోదరం స్వామి నాయుడు సత్యనారాయణ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : మండలంలోని బుధవారం పెదబుడ్డిడి, తురకనాయుడువలస గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరిలో వచ్చే రెల్ల రాల్చు మరియు ఆకు ముడత తెగుళ్ల గుర్తించి దీనికి నివారణకు గానూ ఒక ఎకరానికి గాను పెర్మెత్రిన్ 400 మి.లీ లేదా బైఫెంత్రిన్ 500 మి.లీ లేదా క్లోరాంత్రి నీళప్రోల్ 60 మీ.లీ పిచికారీ చేసుకోవాలని చెప్పారు. వరి, మొక్కజొన్న, పెసర, జీడి పంటలకు ఇన్సూరెన్స్ రైతులు చెల్లించుకోవాలని చెప్పారు అలాగే కౌలు రైతులు ఋణసదుపాయం వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ ఎ. నిర్మలజ్యోతి, ఎఓ టి. జ్యోత్స్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ జి.సంతోష్ కుమార్, ఎహెచ్ఎ ఎం.ఈశ్వరరావు, కురుపాం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్మూర్తి నాయుడు, ఉప సర్పంచ్ రేవళ్ల తిరుపతిరావు, రేవళ్ళ సూరిబాబు గ్రామ రైతులు పాల్గొన్నారు.

జీకే వీధి : మండలంలో పెదవలస పంచాయతీ

చాపరాతి పాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కూటమి నాయకులు వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు వరి దిగుబడులు పెంచుకోవాలంటే, పొలంలో సకాలంలో నీరు ఉండేటట్టు చూసుకోవడం, వరి కలుపుతీత సేంద్రియ ఎరువులు వేసుకుంటే వరి దిగుబడులు గణనీయంగా పెరుగుతుందన్నారు. ఈ సీజన్లో ప్రత్యమ్య పంటలు వలన లాభదాయంగా ఉంటుందని ప్రతి ఒక్కరు వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ రాయితీలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు : పంట పొలాల్లో వచ్చే తెగుళ

పట్ల వ్యవసాయ రైతాంగం అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు తీసుకొని జాగ్రత్తలు తీసుకొని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి అన్నారు. మంగళవారం మండలంలో గంగవరం కొయ్యూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను పరిశీలించారు. వరి పొలాల్లో వెళ్ళరాలిచే పురుగు ఉధృతంగా ఉందని గ్రహించామన్నారు వాటి నివారణకు రైతులు లేదా ప్రోపనోపాస్ 400 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారి చేయాలని వీలైతే రైతులు ముందుగా ఒక తడి నీరు పెట్టినట్లయితే తద్వారా భూమిలో ఉన్నటువంటి పెద్దపురుగులన్నీ కూడా బయటకు వస్తాయన్నారు. అనంతరం మందు పిచికారి చేసినట్లయితే ఆ పురుగు ఉధృతిని సులభంగా నివారించవచ్చని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించినటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది బీహెచ్ఏ ప్రభాకర్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రూప తదితరులు పాల్గొన్నారు.

బలిజపేట : మండలంలోని పెద్దింపేట, నారాయణపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. వరి మాగణల్లో మొక్కజొన్న సాగు పరిశీలించారు. ఈపద్ధతి ఇటీవల కాలంలో దుక్కి దున్న కుండా మొక్క జొన్న సాగు పద్ధతి చేస్తున్నారు. ఈసాగు నవంబర్ నుంచి జనవరి మొదటి వారం వరకు వేసుకోవచ్చన్నారు. ఆ తరువాత విత్తితే దిగుబడి తగ్గుతుంది. ఈ పద్ధతిలో తాడు ఉపయోగించి వరుసకు వరుసకు మధ్య 60 సెం మీ మరియు మొక్క మొక్కకు మధ్య 20 సెం మీ దూరం ఉండు నట్లు విత్తుకోవాలి. కలుపు నివారణకు విత్తిన 48 గంటల లోపు ఒక ఎకరాకు ఒక కిలో అట్రజిన్ 50% పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి నెల అంతా తడిచే విధముగా పిచికారీ చేయవలెను. నీటి పారుదల పంటకు నత్రజని అందజేసే ఎరువును 4 సార్లు పైపాటుగా వేసుకోవలెను. మొత్తం భాస్వరం ఎరువును విత్తే సమయంలో, సగం పోటాష్ ఎరువును విత్తే సమయంలో మరియు మిగిలిన సగా భాగం పోటాష్ ఎరువును పూతదశలో వేసుకోవాలి. నారాయణపురంలో మొక్కజొన్న పొలాలను పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో రైతులు ,గ్రామ వ్యవసాయ సహాయకులు, పశు సంవర్థక సహాయకులు పాల్గొనడం జరిగింది.

కష్టానికి తగ్గ గౌరవం కూటమి పార్టీలో లేదు

జనసేన ఇంచార్జి వంపురీరు గంగులయ్య

విశాలాంధ్ర పాడేరు రూరల్ : పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసమే కష్టపడుతూ పాడేరు అరకు నియోజకవర్గంలో జనసేన పార్టీని ఎంతో అభివృద్ధి చేస్తూ కార్యకర్తలను పార్టీ సభ్యత్వాన్ని విస్తరింప చేసి బలమైన ప్రత్యర్థి పార్టీలకు దీటుగా జనసేన జెండాను పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశానని పాడేరు జనసేన ఇన్చార్జ్ వంపురీరు గంగులయ్య అన్నారు. బుధవారం జనసేన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీకి టికెట్ కేటాయించి గెలిచేదని అటువంటి సందర్భంలో కూడా కూటమి ప్రభుత్వ సీట్ల సర్దుబాటులో పార్టీ అధిష్టానం నిర్ణయానికి లోబడి తన సీటుని త్యాగం చేస్తానని ఇటువంటి నన్ను ఏ అధికారాలు లేని జిసిసి డైరెక్టర్ పోస్ట్ ని నియమించడం సరి కాదని ప్రజలకు చేరువలో ఉంటూ ప్రజల కోసం నిరంతరం పోరాటాలు సేవ చేసే నాలాంటి వ్యక్తిని ఇటువంటి బాధ్యత అప్పజెప్పడం కచ్చితంగా కచ్చితంగా నన్ను అవమానించడమేనని అలాంటి పదవులు నాకు వద్దని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు మేలు చేసే ఉన్నతమైన పదవి కేటాయించాలన్నారు. జనసేన కార్యకర్తలు పార్టీలకు అతీతంగా గిరిజన ప్రజానీకం కూడా ఇలాంటి పదవులు తీసుకుని ప్రజలకు ఏం మేలు చేస్తారని ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు. పదవులు ఉన్నా లేకపోయినాజనసేన సిద్ధాంతాల కోసంజనసేన పార్టీకికట్టుబడి ఉంటానని ప్రజల్లోకి పార్టీని బలోపేతం చేయడానికి కృషినిరంతరం కృషి చేస్తాననిపార్టీ అధినాయకత్వం కూడానాలాంటి వ్యక్తిని గుర్తించాలనిఆయన అన్నారు.

ఎంపీడీవోగా శ్రీనివాసరావు బాధ్యతలు

విశాలాంధ్ర-చింతపల్లి: ఈఓపిఆర్డిగా విధులు నిర్వర్తిస్తు, గడచిన కొన్నిరోజులుగా ఇంచార్జ్ ఎంపీడీవోగా పనిచేస్తున్న శ్రీనివాసరావు బుధవారం చింతపల్లి ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస రావు మాట్లాడుతూ మండలంలో ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, మండల పరిధిలో జరిగే ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎంపీపీ కోరాబు అనూషదేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలతలు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, అన్నిశాఖల ఉద్యోగులతో సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమిష్టి కృషితోనే సత్ఫలితాలు సాధించవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వారితోపాటు వైస్ ఎంపీపీలు గోపి నాయక శారద, సాగిన వెంగళరావు, మండలంలోని వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. శ్రీమాన్ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ దివాస్ 2024 కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలను బుధవారం నిర్వహించారు. పార్వతీపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్, జావలిన్ త్రో, ఆర్చరీ, డ్రాయింగ్, డిబేట్, వ్యాసరచన లలో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ కేవలం విద్యార్జన పట్లనే కాకుండా విద్యార్థులు క్రీడల్లో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన శరీరంతోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని అన్నారు. క్రీడలలో పాల్గొని నాయకత్వ లక్షణాలు, జయాపజయాలను సమానంగా స్వీకరించే సహనాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల మైదానంలో క్రీడాకారులకు క్రికెట్ ప్రాక్టీస్ నిమిత్తం నెట్ ను ఏర్పాటు చేయవలసినదిగా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. ప్రతి ఆశ్రమ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్స్ ను త్వరలో అందజేస్తామని చెప్పారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. తిరుపతినాయుడు, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ. మురళీధర్, సహాయ గిరిజన సంక్షేమ అధికారి కె శ్రీనివాస్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

నేలకోట గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం : ఐటిడిఏ పీఓ సందర్శన

విశాలాంధ్ర-చింతూరు : గూడూరు సచివాలయం పరిధిలోని నేలకోట గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని ఐటిడిఏ పిఒ. అపూర్వ భరత్ పరిశీలించారు. ఈ ఆరోగ్య శిబిరం డాక్టర్ ప్రగ్య పర్యవేక్షణలో, మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించారు. గర్భిణీలు, ప్రసూతి అనంతరం మహిళలు, హైపర్‌టెన్షన్, మధుమేహం కలిగిన రోగులకు వైద్య సహాయం అందించారు. అంతేకాకుండా, నేలకోట, వేములరాయి, కొత్తపల్లి గ్రామాల్లో శిశువుల స్క్రీనింగ్ , పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పీఓ స్వయంగా రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. అలాగే, మెడికల్ ఆఫీసర్‌తో చర్చించి, అధిక ప్రమాద ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల సమస్యలు, ప్రత్యేకంగా మలేరియా లాంటి వ్యాధులకు కారకమైన వ్యాప్తి స్థలాల గురించి విచారించారు. వీటిని తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. అనంతరం నేలకోట నుండి మోతూగూడెం అడవి మార్గంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కాలిబాటన 5 నడిచి వెళ్లారు. ఈ మార్గంలో పర్యాటకంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని దానికి సంబంధించి ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయటం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పంట పొలాలకు సాగు నీటి మోటార్ గురించి మోతు గూడెం గ్రామ ప్రజలు పిఓ దృష్టికి తేవటం జరిగినది దీనికి సంబంధించిన సమస్యను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మోతూగూడెం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో నేల కోట గ్రామ ప్రజలు , సిబ్బంది పాల్గొన్నారు.